బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సాయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని తుమ్మ పూడి గ్రామానికి చెందిన పోపూరి యువరాజు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి గృహోపకరణాలతో పాటు ఇంటిలో ఉన్న నగదు మొత్తం పూర్తిగా కాలిపోయి వారు నిస్సహాయ స్థితిలో మిగిలారని స్థానిక నాయకులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తెలపగా వెంటనే స్పందించిన ఆయన జరిగిన ఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ... బాధిత కుటుంబానికి అండగా నిలిచేలా రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, నాయకులు షేక్ జానీ బాషా, నూతలపాటి భాస్కర్, కర్రే సుధాకర్, పోపూరి హృదయరాజు, బుస్సా బుల్లి బాబు, మెడికొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కరిముల్లా మృతి

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ కరిముల్లా(72) శుక్రవారం రాత్రి అకాల మరణం పొందారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచాడని కరిముల్లా తనయుడు మాజీ కౌన్సిలర్ నయీం భాషా తెలిపారు. కరిముల్లా మృతి వార్త తెలుసుకున్న గుంటూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఎస్ఎన్ మీరా, యూనియన్ సభ్యులు పొన్నూరులోని కరిముల్లా గృహానికి వచ్చి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆ పార్టీ నాయకులతో కలిసి కరిముల్లా పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జక్కా శ్రీనివాస్, వైసీపీ నాయకుడు షేక్ నాజర్, పొన్నూరు జర్నలిస్టుల అధ్యక్షుడు తోట రాంబాబు, సినీనటుడు కృష్ణేశ్వరరావు, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు కరీముల్లాకు ఘన నివాళు లర్పించారు. శనివారం మధ్యాహ్నం కరిముల్లా అంతిమయాత్రలో పలువురు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

జగనన్న సురక్షపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో శనివారం గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జేడీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలో ఉన్న ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. సచివాలయ పరిధిలో టీములుగా ఏర్పాటు చేసుకొని సమన్వయంతో ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మాట్లాడుతూ వచ్చే నెల 23లోపు జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఇన్‌చార్జ్ ఎంపీడీవో బాబురావు, డిప్యూటీ తహశీల్దార్ వాసు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని ఏఎస్ఎం బాలికల పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షీల్డ్, నగదు బహుమతితో పాటు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంపై అవగాహన కలిగి ఉత్సాహంతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ సుభాని, అల్లం సాంబశివరావు, పాఠశాల విద్యా కమిటీ సభ్యుడు గూడపాటి శ్రీనివాస్, హెచ్ఎం జ్యోతిర్మయి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాల్లో భాగంగా శనివారం 2022-23 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడేపల్లిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందిన విద్యార్థులకు ఎం.రామ తులసి, పరిస నిహారిక, భవ్య యోగ దీపికలకు విద్యా కమిటీ అధ్యక్షులు, విద్యా కమిటీ సభ్యులు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీబీహెచ్ ప్రసాద్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



విశాలాంధ్ర-చేబ్రోలు: రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి చెందిన సంఘటన చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాలు చేబ్రోలు నుంచి గుంటూరు వైపుకు ధాన్యం లారీ వెళ్లుతుంది. నారాకోడూరులోని వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టులో పని చేస్తున్న షేక్ హుసేన్‌బాసు(42) ధాన్యం లారీని నిపేందుకు వెళ్ళగా లారీ డ్రైవర్ ఆపకుండా వేగంగా వెళ్లారు. దీంతో లారీని ఆపేందుకు వెళ్లిన షేక్ హుసేన్‌బాసును లారీ డ్రైవర్ ఢీ కొట్టి పరారీ అయ్యాడు. లారీ బలంగా ఢీకొని హుసేన్ పై నుంచి దూసుకు వెళ్లటంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దళిత మహిళలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అక్రమంగా అరెస్టు చేసిన గుడివాడ దళిత మహిళలు ఆసిలేటి నిర్మల, తులసిలను తక్షణమే విడుదల చేయాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల దయారత్నం డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. దయారత్నం మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసి వారు మహిళలు అని కూడా చూడకుండా ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమని అన్నారు. నిరసన తెలుపడం ఏమైనా దొంగతనం చేయడమా... నిరసన తెలపడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేదని, దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో దళితులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాలిమిట్టి మార్క్, బత్తుల భాస్కర్, యర్రంశెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

స్థల సేకరణ పరిశీలన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి స్థల సేకరణను గుంటూరు డి.యం.అండ్ హెచ్‌వో డా.శ్రావణబాబు శనివారం పరిశీలించారు. సచివాలయాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పరిశీలించి వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మరో విద్యుత్ ఉద్యమం తప్పదు...

రాజకీయ, ప్రజా సంఘాల హెచ్చరిక

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజలు విద్యుత్ బిల్లులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే జగన్‌మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేనిపక్షంలో మరో విద్యుత్ ఉద్యమానికి శ్రీకారం చూడతామని వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో శనివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు కోట మాల్యాద్రి, కె.నళినికాంత్ అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యులు మన్నవ హరి ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహారావు, బీఎస్పీ జిల్లా నాయకులు వాసు, వీసీకే పార్టీ నాయకురాలు జయసుధ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, ఇంధన చార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిందని, మరోవైపు నిత్య జీవితావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ చార్జీలు పెంపును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని భవిష్యత్తులో వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్‌ను రద్దు చేసే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ చట్టం చేసి విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలు చేపడుతుందన్నారు. గృహాలకు పరిశ్రమలకు వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్ బిగించి ప్రతినెలా విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఈ విధానాలను వ్యతిరేకించాలని వివిధ రాజకీయ పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి కళ్ళం రాజశేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చిష్టీ, రిపబ్లిక్ పార్టీ నాయకులు ముత్తయ్య, ఆంధ్ర మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తాడికొండ నరసింహారావు, అంబేద్కర్ యూత్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల వీరస్వామి, సీపీఐ నగర నాయకులు అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, సీఐటీయూ నగర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, నాయకులు ఆది నికల్సన్, టీడీపీ అంగన్వాడి విభాగం నాయకురాలు విజయలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న విద్యా కానుక కిట్లు' అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడుల ఆదేశాలతో నియోజకవర్గంలోని 4వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమూద్ శనివారం స్థానిక వినోభా నగర్‌లోని మున్సిపల్ స్కూల్‌లో 'జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం వైసీపీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం వహించాయని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల తల్లిదండ్రుల పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వ హయాంలో కూనారిల్లిన విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం పూర్ణ చంద్రరావు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక వైసీపీ నాయకులు సైకం శ్రీనివాసరెడ్డి, కరుణాకర్ రెడ్డి(కన్న), షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల హక్కుల పరిరక్షణకు అవగాహన కల్పించాలి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చొరవ చూపి వారి పట్ల జరుగుతున్న నిర్లక్ష్య ధోరణుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'వృద్ధుల బాధలు-సమాజం-ప్రభుత్వం'అనే అంశంపై శనివారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఇండియాలో దాదాపు 50శాతం మంది వృద్ధులు ఏదో ఒకరకమైన వేధింపులకు, నిర్లక్ష్యాలకు లోనవుతున్నారని హెల్పేజ్ ఇండియా సంస్థ నిర్వహించిన సర్వేలో తెలిందన్నారు. కొడుకుల వేధింపులకు 35శాతం వృద్ధులు, 21శాతం కోడళ్ళ వేదింపులకు, 2శాతం ఇరుగు పొరుగు లేదా ఇతర కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు నివేదిక తెలియజేసిందన్నారు. సీనియర్ సిటిజన్స్ నాయకులు కె.సాంబయ్య మాట్లాడుతూ విద్యాలయాల్లో వృద్ధుల పట్ల అవగాహన కలిగించటం, వృద్ధులను కాపాడే సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రోత్సవహించటం, వృద్ధులను హింసించే వ్యక్తులను చట్ట పరిధిలో శిక్షించటం, బాధలకు గురవుతున్న వృద్ధుల కోసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయటంలో సమాజం, ప్రభుత్వాలు చురుకుగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ ఇళ్లకే పోషకాహార పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : మండలాల్లో గర్భవతులు, బాలింతలకు జులై నుండి మరలా ఇళ్ళ వద్దకే పోషకాహారం పంపిణీ చేయనున్నట్లు తెనాలి ఐసిడియస్ అధికారి యం.సునీత అన్నారు. ఇటీవలే యూనిట్ సిడిపిఓగా బాధ్యతలు తీసుకున్న ఆమె శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు 2519 మంది ఉన్నారని చెప్పారు. కోవిడ్ సమయంలో రెండేళ్ళపాటు టీహెచ్ఆర్ పేరుతో సరుకులు లబ్ధిదారుల ఇళ్లకే అందిచామని కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో మరలా అంగన్‌వాడీ కేంద్రాలలో ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం గతేడాది జులై నుండి అంగన్‌వాడీ కేంద్రాల్లోనే లబ్ధిదారులకు వేడిగా భోజనం వండి పెట్టాలని ఆదేశించిందన్నారు. కానీ లబ్ధిదారులు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించిందన్నారు. పోషకాహారాన్ని ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి నెలా 1 నుండి 5వ తేదీ మధ్య సరుకులు అందిస్తామన్నారు.

ఆచార్య బ్రహ్మశ్రీ పిరాట్ల నారాయణమూర్తి కన్నుమూత



విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, ముత్తెంశెట్టిపాలెం వాస్తవ్యులు, విశ్రాంత నాగార్జున యూనివర్సిటీ ఆచార్యులు బ్రహ్మశ్రీ పిరాట్ల నారాయణమూర్తి (75) శనివారం ఉదయం 4.30నిIIలకు స్వర్గస్తులైనారు. వీరు తెనాలిలో జంగుతున్న శ్రీ సీతారామ గాన సభ అధ్యక్షునిగా ఉంటూ ఎన్నో సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. బోసురోడ్డులోని సీతారామా మందిరం అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారు. చినరావూరు డొంకరోడ్డులో బ్రహ్మశ్రీ అపరకర్మ శాల నిర్మాణమునకు ప్రముఖపాత్ర వహించారు. ఎన్నో సమాజహిత కార్యక్రమాలు నిత్యం నిర్వహించేవారు. ఈయన మృతిపట్ల తెనాలిలోని సంగీత, సాహిత్య సంస్థలు కళాకారులు తమ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటనల ద్వారా తెలిపారు.

ఊరటనిచ్చిన వర్షం

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రజలు ఊరట చెందారు. గత నెల రోజులుగా అధిక ఉష్ణోగ్రత ఉక్కపోత కరెంటు కోత వడగాల్పులతో తల్లడిల్లిన ప్రజానీకం వర్షం రాకతో ఊరట చెందారు. నేటి వరకు మండలంలో అత్యధిక ఉష్ణోగ్రత 45 డిగ్రీలు నమోదైంది. వర్షం రాకతో ప్రజలు సేదతీర్చుకున్నారు. గంటకు పైగా వర్షం పడింది. వాతావరణం కాస్తంత చల్లబడింది. ప్రజలు రోడ్ల మీదకు వచ్చారు.

విద్యుత్ చార్జీల బాదుడు ఆపాలని సంతకాల సేకరణ



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వివిధ రూపాల్లో ఇష్టానుసారంగా కరెంటు బిల్లులు పెంచటాన్ని వ్యతిరేకిస్తూ గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కందుల రోడ్ లోని రైతు బజార్ వద్ద క్లాత్ బ్యానర్లపైన సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో విద్యుత్ మిగులు రాష్ట్రంగా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం వైసీపీ పాలనలో విద్యుత్ లోటు రాష్ట్రంగా చేశారని, అధికారంలోకి వచ్చాక 8 సార్లు కరెంటు చార్జీలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రజలు ఫ్యాన్‌కు ఓటేసిన పాపానికి కోతల రూపేణా కరెంటుని కోల్పోయారని, కరెంటు ఉన్నా విద్యుత్ బిల్లులు చార్జీల వివిధ రకాల బాదుడుతో వాడుకోలేని పరిస్థితి అయిందని అన్నారు. విద్యుత్ బిల్లులకు వ్యతిరేఖంగా సంతకాల కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన వచ్చిందని త్వరలో సంతకాలతో కూడిన బ్యానర్లను విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద, కలెక్టరేట్ల వద్ద కట్టి ప్రజల నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తామని సాయికృష్ణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపీ అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాస్ రావు, షేక్ లాల్ వజీర్, మారం కిశోర్, పంచుమర్తి శేషు, గుత్తికొండ కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్నకు చెబుదాంకు అనుబంధంగా ఈ నెల 23 నుండి వచ్చే నెల 23 వరకు జగనన్న సురక్ష కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులు అధిక ప్రాధాన్యతగా జగనన్న సురక్షలో పాల్గొనాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అదనపు కమిషనర్ పెద్ది రోజా నగర పాలక సంస్థ విభాగాధిపతులు, సూపరిండెంట్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులకు జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణ, విధివిధానాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మిగిలిపోయిన అర్హులు, సమస్యలను గుర్తించేందుకు ప్రతి ఇంటిని సందర్శించేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షా కార్యక్రమం నెలరోజుల పాటు చేపట్టనున్నదని, ప్రతి గడపకు వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వెళ్ళేలా కార్యాచరణ రూపొందించారని పేర్కొన్నారు. గతంలో పరిష్కారం కాని వినతులను కూడా మరొక పర్యాయం పరిశీలించి, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గృహ కార్మికులకు కనీస వేతనాలు మంజూరు చేయాలి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గృహ కార్మికులకు కనీస వేతనాలు ప్రభుత్వాలు మంజూరు చేయాలని గృహ కార్మికుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ సెక్రటరీ సిస్టర్ వ్యాకుల మేరీ డిమాండ్ చేశారు. స్థానిక మల్లికార్జునపేట 3వ లైనులో ఉన్న సెయింట్ ఆన్స్ మనో వికాస్ కేంద్రంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిస్టర్ వ్యాకుల మేరి మాట్లాడుతూ గృహ కార్మికుల హక్కులను నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి చట్టాన్ని రూపొందించాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా గృహ కార్మికులను ఈఎస్ఐ, పిఎఫ్‌లలో చేర్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. గృహ కార్మికులు కూడా ఇతర కార్మికుల మాదిరిగానే పనులు చేస్తున్నందున వారి హక్కులను రక్షించాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలపై ఎంతైనా ఉందన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని గృహ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. భారత ప్రభుత్వం గృహ కార్మికులను అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్తగా లేబర్ కోర్టులను తీసుకొచ్చిందని, ప్రభుత్వాలు నేటి వరకు కూడా గృహ కార్మికులను ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ బోర్డు నుంచి విస్మరించబడటం చాలా బాధాకరమన్నారు. వారు ప్రైవేట్ ఇళ్లలో పని చేస్తున్నందున వారిని ప్రత్యేకంగా పరిగణించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. స్పందించిన జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, తాడికొండ నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్‌లు వారు సూచించిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

విక్టరీ మధుసూధనరావు శతజయంతి సభలు ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : సినిమా అన్నది సామాజిక ప్రయోజనానికే అన్న సూత్రాన్ని గ్రహించి పాటించి ప్రజా ప్రయోజన సందేశాలను అందించిన అగ్రశ్రేణి సినీ దర్శకులు వీరమాచినేని మధుసూదనరావు ప్రముఖులని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ నివాళులు అర్పించారు. తెనాలి, గాంధీనగర్ బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ హాలులో శనివారం అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, బొల్లిముంత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయన శతజయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు అభ్యుదయ కళాసమితి కన్వీనర్ పందిటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. కృష్ణ తనకు గల సాన్నిహిత్యాన్ని గురించి వివరిస్తూ మధుసూదనరావు పేద కుటుంబంలో జన్మించి స్వయంగా కూలి పనులు చేస్తూ జీవించారని కష్టపడి చదువుతూ విద్యార్థి యువజన సమాఖ్యల ఆర్గనైజర్‌గా కృష్ణాజిల్లాలో పనిచేశారని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా హోల్‌టైమర్‌గా నిరంతరం పనిచేసిన కమ్యూనిస్టు అన్నారు. విజయవాడలో ప్రజానాట్యమండలి బాధ్యులుగా నాటక, నాటిక, జానపద కళారూపాలను సహాధ్యాయులు తాతినేని ప్రకాశరావు, పెరుమాళ్ళు తదితర నటులతో కలిసి గ్రామగ్రామాన ప్రదర్శనలిచ్చారు. ఆ రోజుల్లో పార్టీపై నిషేదం వున్న గ్రామాల్లో నాటికలు తయారు చేసి ప్రదర్శించారని ఆ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారంలో సినీనటి జి.వరలక్ష్మి, ఆచార్య ఆత్రేయ తదితరులతో కలిసి నాటిక రాష్ట్రమంతటా ప్రదర్శించి ప్రచారకార్యక్రమం నిర్వహించారన్నారు. ఆయన సినిమా దర్శకునిగా ప్రజాచైతన్యం కోసం సినిమాలు డైరెక్షన్ చేశారన్నారు. ఈనెల 14వ తేదీ ఆయన శతజయంతి రోజని హైదరాబాద్‌లో శతజయంతి ఉత్సవాలు నిర్వహించారని చెప్పారు. ఈ సంవత్సరం మొత్తం ప్రతినెలా ఒకశతజయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన దర్శకత్వం వహించిన సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గాయకులు నీలాంబ్రం, సి.ఎం.జగన్మోహనరావు, శ్రీకాంత్, గురుబ్రహ్మం, తోట నాగేశ్వరరావు, విజయలక్ష్మి, విజయదుర్గ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు.

విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



విశాలాంధ్ర-పొన్నూరు : అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి యువజన, విద్య, వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న కార్యక్రమాలలో జాతీయ-రాష్ట్ర స్థాయి నేతలు, కవులు, కళాకారులు పాల్గొనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు వింతపోకడల రాజకీయాలు వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతి పట్ల ప్రజలను మేల్కొలిపేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ గుంటూరులో జరిగే సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ నాయకులు నిమ్మకాయల చైతన్య, అరుణ్ బాబు, పాటిబండ్ల డేవిడ్ రాజు, గేయా రచయిత దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్‌లో గ్యాస్ లీకై ఎగిసిపడిన మంటలు



విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి సెంటర్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఓ హోటల్లో గ్యాస్ లీకై అకస్మాత్తుగా మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. సిలిండర్ నుంచి మంటలు ఎగిసిపడుతున్న ఏమాత్రం భయపడకుండా మంటలతోనే సిలిండర్‌ని బయటికి తీసుకువచ్చి మంటల అంజాద్ అనే యువకుడు అర్పివేశాడు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో హోటల్ యాజమాని ఊపిరి పీల్చుకున్నారు. సిలిండర్ నుంచి మంటలు వస్తున్నాయి అన్న సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది హోటల్ దగ్గరికి వచ్చారు. ఎండలు తీవ్రత దృష్ట్యా రోడ్లు పక్కన చిరు వ్యాపారులు గ్యాస్ సిలిండర్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి సూచించారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సమ్మేళనం



విశాలాంధ్ర-మంగళగిరి : అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి యువజన, విద్య, వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు ఏఐవైఎఫ్ నాయకులు తెలిపారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి మాట్లాడుతూ ఈ నెల 27నుంచి 30వరకు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న ఈ సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమాలలో జాతీయ-రాష్ట్ర స్థాయి నేతలు, కవులు, కళాకారులు పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న 2,35,794 పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 5567 పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులు, వింత పోకడల రాజకీయాలు, విష సంస్కృతి పట్ల ప్రజలను మేల్కొలిపేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. అనంతరం సమ్మేళనం గోడప్రతులను ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జాలాది నవీన్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ గోపి, అద్దంకి ఏసుబాబు, ఆళ్ళమూడి హనొక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ పరిధిలో పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : కొన్ని ప్రాంతాలలో సాంకేతిక కారణాలవల్ల పట్టాలు పంపిణీ నిలిచిపోయాయి. 6వ సచివాలయం సలాం సెంటర్, ముగ్గు రోడ్ ప్రాంతాలలో మిగిలిన 52 మందికి శనివారం పట్టాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ మాట్లాడుతూ మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే), తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాల స్వామి రెడ్డి సూచనల మేరకు 6వ సచివాలయ పరిధిలో ఉన్న పట్టాలు రానివారికి పట్టాల పంపిణీ చేశారన్నారు. ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ వేముల లక్ష్మీ రోజా, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, సచివాలయ వీఆర్వో స్వాతి, అడ్మిన్ దేవు నిహర్, శానిటేషన్ సెక్రెటరీ గౌస్య, వెల్ఫేర్ సెక్రెటరీ సంధ్య చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. సింహాద్రి గోపి, ఉదయరాజు, ఉప్పు, శ్రీను, అంబారావు, కొండ పాల్గొన్నారు.

చెరుకుపల్లి ఘటనపై నిరసన



విశాలాంధ్ర-మంగళగిరి : చెరుకుపల్లిలో జరిగిన దారుణ అఘాయిత్యాన్ని ఖండిస్తూ మీడియా ముఖంగా బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ నిరసన తెలియజేశారు. చెరుకుపల్లి మండలం ఉప్పలవారిగ్రామంలో పదో తరగతి చదువుతున్న అమర్నాథ్ అనే కుర్రవాడిపై జరిగిన పెట్రోల్ దాడి హత్యను ఖండిస్తూ బీసీలపై జరిగే అఘాయిత్యాలకు ఇక చరమగీతం పాడే విధంగా బీసీలంతా ఐక్యమై నింధితులకు శిక్ష పడే విధంగా ఆ కుటుంబానికి మద్దతు తెలియజేస్తామన్నారు. బీసీల జోలికి వస్తే మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం ఎంత దూరమైనా వెళుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాస్, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, మంగళగిరి పట్టణ సెక్రెటరీ ఎనుముల నరసింహారావు, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ, మధు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-చేబ్రోలు: పేదలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులను సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ గోపాల్‌కృష్ణ తెలిపారు. కార్యాలయంలో శనివారం మండలంలోని డీలర్లు తహశీల్దార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రజా పంపిణీ సక్రమంగా పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యలను నేరవేర్చలన్నారు. మండలంలోని ప్రజలకు అన్ని వెళ్లలా అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం తహశీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యకమ్రంలో సీఎస్‌డీటీ భువనేశ్వరి, డీలర్లు పాల్గొన్నారు.

ఎరువు దిబ్బలకు గిరాకి

విశాలాంధ్ర-తాడికొండ : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. వర్షాలు రావటమే తరువాయి సేద్యానికి రైతు సిద్ధంగా ఉన్నాడు. అయితే ఎరువు దిబ్బలకు గిరాకి పెరిగింది. కాంప్లెక్స్ ఎరువులు విస్తృతంగా వాడటంతో భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుంది. కొందరు రైతులు ఎరుగు దిబ్బలను వాడేందుకు ముందుకు వస్తున్నారు. రైతుల వద్ద ఉన్న దిబ్బలను కొనుగోలు చేసి ట్రాక్టర్‌ల ద్వారా పంట పొలాలకు తరలిస్తున్నారు. ట్రక్కు ఎరువుకు రూ.500 చెల్లిస్తున్నారు. దిబ్బలను ఎత్తినందుకు రైతులు కూలీలకు రూ.800 చెల్లిస్తున్నారు.

చిలువూరు బ్రిడ్జి పనులు వేగవంతం

విశాలాంధ్ర-దుగ్గిరాల : చిలువూరులోని ఎస్సీ కాలనీకి వెళ్లే వంతెన సుమారు అర్థ శతాబ్దం కాలం నాడు నిర్మించడంతో నేడు అది పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఆ బ్రిడ్జి మీద నుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న పరిస్థితి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే వెంటనే స్పందించి రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన బ్రిడ్జి నిర్మాణానికి సుమారు రూ.45 లక్షల నిధుల కేటాయింపులో ముఖ్య భూమిక పోషించారు. నూతన బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పాత బ్రిడ్జి డిస్మాంట్లింగ్ పనులు శనివారం మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలచే ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం ప్రారంభమయ్యాయి. తమ ఆందోళన తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి వెంటనే రాజ్యసభ సభ్యుల వారి నిధులు కేటాయింపులో ప్రధాన పాత్ర పోషించడంతో కాలనీవాసులు అతి త్వరలోనే ఈ ఇబ్బంది తొలగిపోనుండడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆర్కేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

CHANGE OF NAME

I, **SHAIK SHEERAZ BEGUM** (Old Name) W/o. Shaik Abdul Zilani, R/o. D.No.29-8-735, Giridhar Vista, A-4, Brodipet 2/18, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHEERAAG BEGUM**. Hereafter my name is known as **SHEERAAG BEGUM**.

CHANGE OF NAME

I, DANDA RAMYA (old name) W/o. **Dontireddy krishna kishore Reddy,** Residing in Door No: 3-230/1, Kothuru, Tadepalli, Near YSR Center, Guntur (dt) Pin: 522501, Ap. Henceforth be known/called as **DONTIREDDY RAMYA REDDY** (new name) this may be noted by one and all that, for all my future correspondence/transaction. I Shall be Called as **DONTIREDDY RAMYA REDDY** (new name)

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

విద్యార్థులకు పోత్సాహక బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల : జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం గత విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు క్రింద నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బీఎం సుభానీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. గత విద్యాసంవత్సరంలో ఈ పాఠశాల విద్యార్థులకు 550 పైగా మార్కులు రావటం అభినందనీయమని అన్నారు. ఈ ఏడాది కూడా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పదవతరగతిలో ప్రథమ స్థానం సాధించిన రెబ్బా శ్రీనిధి సుష్మ, ద్వితీయ స్థానం సాధించిన పిడెం ప్రత్యూష, తృతీయ స్థానం సాధించిన గుంజి స్రవంతిలకు జగనన్న ఆణిముత్యాలు క్రింద నగదు ప్రోత్సాహక బహుమతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ తవనం రామిరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. ఆ గ్రామంలో ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న గాధంశెట్టి రాములమ్మ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రాములమ్మ ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నది. ఇంట్లో విలువైన వస్తువులు, సామాన్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. స్థానికుల వెంటనే స్పందించి మంటలను ఆర్పివేయటంతో పెద్ద ప్రమాదం తప్పిపోయింది. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

అంకమ్మ తల్లికి లక్ష మల్లెల పూజా కార్యక్రమాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు బస్టాండ్ వద్ద గల అంకమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం సాయంత్రం అమ్మవారికి లక్ష మల్లెల పూజా కార్యక్రమాన్ని గాయత్రీ దేవి ఉపాసకులు తాటికొండ అంకారావు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు భజన మాస్టారు కాకర్ల పరమేశ్వరరావు తెలియజేశారు. పిలిచిన పలికే తల్లిగా, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అంకమ్మ తల్లి లక్ష మల్లెల పూజా ఉత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ భజన సమాజ సభ్యులు కోరారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మీడియా సంస్థల పట్ల, జర్నలిస్టుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని నేషనల్ నవ క్రాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు విమర్శించారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల మంజూరుకు తలా తోక లేని నిబంధనలు పెట్టి సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టులకు సకాలంలో హెల్త్ కార్డులు అందించటంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలను ఒక నెల రోజుల్లోగా పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులోని ఎంపీపీ పాఠశాల(ఎల్‌ఈ)లో శనివారం జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ చేతుల మీదగా జరిగిన ఈ పంపిణీలో ఝాన్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న నాడు-నేడు వసతులు, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను వినియోగించుకొని విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలని, చదువుకు పేదరికం అడ్డు కాకూడదని జగన్ మామయ్య మీకు అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని కోరారు. బాగా చదువుకొని మీ తల్లి దండ్రులకు, మీ ఊరుకి మంచి పేరు తీసుకోనిరావాలని కోరారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ కె.నాగరాజు, ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రసన్న కుమార్, ఉపాధ్యాయులు బి.రాజకుమారి, జి.గౌరమ్మ, వి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో 'గేదె' మృతి

విశాలాంధ్ర-నూజండ్ల : గేదెలు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కావేరి ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టడంతో చూడిగేదె అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని ఐనవోలు గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 7 గంటల సమయంలో పొలం వెళ్లేందుకు గేదెలు రోడ్డు దాటుతుండగా బెంగుళూరు నుండి వినుకొండ వైపు వస్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ఓ గేదెను ఢీ కొట్టింది. బస్సు ముందుభాగం గేదెను ఢీ కొనడంతో గేదె తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె 9 నెలల సూడుతో ఉంది. గేదె సుమారు రు.90 వేల రూపాయలు ఖరీదు చేస్తుంది. బాధితుని ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గేదెకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

సీసీఆర్సీ కార్డులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాజుపాలెం : గణపవరం మరియు బలిజేపల్లి గ్రామాలలో ఎస్సీ ఎస్టీ కాలనీలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బి. రమణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు భూమిని లీజుకు తీసుకొని సాగు చేస్తున్నవారన్నారు. స్థానిక వీఆర్ఓను కలిసి పంట రుణ అర్హత కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ రుణ అర్హత కార్డు వలన భూ యజమానులు ప్రభుత్వం నుండి పొందే ప్రతి పథకాలు కౌలు దారు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఏరియా కో-ఆర్డినేటర్ గడ్డిపర్తి కోటి రత్నం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలను అందుకోవాలంటే ముందుగా వాటి గురించి తెలుసుకుని దరఖాస్తు రూపంలో ప్రభుత్వం అధికారులకు అందజేయాలని, ఆ తరువాత వాటి వలన లబ్ధి పొందాలన్నారు. గ్రామంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నందున సీసీఆర్సీ కార్డులను దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణపవరం వీఆర్వో హుస్సేన్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చిన తమని కలవాలని, సీసీఆర్సీ కార్డులు మరి ఏ ఇతర సమస్యలనైనా నా వంతు కృషిగా పరిష్కారం చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్, వాలంటీర్లు, స్థానిక సర్పంచ్ బుల్లిబాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎం చర్యలను వ్యతిరేకిస్తూ గేట్ మీటింగ్

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆర్టిసి డిపో మేనేజర్ ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ శనివారం మూడోరోజు ఏపీపీడిటి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నరసరావుపేట డిపో కమిటీ నాయకులు, సభ్యులు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్‌లో జిల్లా కార్యదర్శి జి టి రావు, డిపో అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా, జోన్ స్థాయి నాయకులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్నాడు జిల్లా కార్యదర్శి, డిపో కార్యదర్శి ప్రత్యకించి డిపోలో ఉన్న సమస్యలను చర్చించారు. వాటిలో ముఖ్యంగా ఏడీల మీద పని భారాన్ని పెంచి మానసికంగా ఇబ్బంది కలగజేయడం, అక్రమ చార్జీషీట్లను రద్దు చేయాలని, సీనియార్టీ ప్రకారంగా ఓడీలను ఏర్పాటు చేయాలని, సీనియార్టీని పక్కన పెట్టి వారికి ఇష్టానుసారంగా నచ్చిన వారికి డ్యూటీలు కేటాయించి సీనియర్ డ్రైవర్లను ఇబ్బంది పెట్టే విధానాన్ని వెంటనే అరికట్టాలని, గవర్నమెంట్ హాస్పిటల్‌కు సిక్కులను అనుమతించాలి, ఈహెచ్ఎస్ సిక్కులకు జీతాలు ఏర్పాటు చేయాలని, మెకానికల్ ఫెయిల్యూర్ వల్ల డ్రైవర్లకు పనిష్మెంట్ విధానాన్ని విడనాడాలని కోరారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యే లక్ష్యం : మంత్రి

విశాలాంధ్ర-నరసరావుపేట: కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పేదవాని పిల్లలకు మంచి విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం స్థానిక నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో విద్యాశాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం(డిస్ట్రిక్ట్ బ్రిలియన్స్ అవార్డు-2023)లో పాల్గొని ప్రసంగించారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు శిధిలావస్థకు చేరుకొని పాడు పడిపోయి ఉండేవని రాష్ట్ర ప్రభుత్వం మా బడి నేడు-నేడు కింద పాఠశాలల రూపు రేఖలు మార్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఒకప్పుడు అలసత్వం ఉండేదని ఇప్పుడు అలసత్వానికి తావు లేదన్నారు. ఒక కుటుంబంలో ఒక తరం విద్యావంతులైతే ఆ పరంపర అలాగే కొనసాగుతుందని అన్నారు. కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం చేపట్టిందన్నారు. లక్ష్యం ఎప్పుడూ ఉన్నతంగా ఉండాలని, లక్ష్యసాధనలో అలసత్వం ఉండకూడదని అన్నారు. ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. స్వామి మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం నిపారు. అనంతరం 10 వ తరగతిలో అత్యధిక మార్కులు పొంది 25 మందికి, ఇంటర్ లో అత్యధిక మార్కులు పొందిన 15 మందిని నగదు బహుమతి, మెడల్, ప్రశంసా పత్రాన్ని అందిచారు. ఈ కార్యక్రానికి జిల్లా విద్యాశాఖాదికారి అధ్యక్షత వహించగా హేమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాం మోహన్, జిల్లా వొకేషనల్ విధ్యాసాఖాది కారి లీలావతి, ఉప విద్యాశాఖాధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తరహాలో రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 13, 14, 15 తేదీల్లో నరసరావుపేటలో ఎస్ఎస్‌యన్ కాలేజీలో మూడు రోజులు పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు సమ్మేళన కార్యక్రమంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము వివరించారు. వినుకొండ సి.పి. ఐ. కార్యాలయం, శివయ్య భవనంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తరహా రెండు ఎకరాలలోపు రైతులకు రూ.20 వేలు, 3 ఎకరాల పైబడిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు పెట్టుబడి సహాయాన్ని అందించాలని, కౌలు రైతులకు భూ యజమాని తో సంబంధం లేకుండా ఎటువంటి షరతులు పెట్టకుండా కౌలు గుర్తింపు కార్డు ఇవ్వాలని, వీరికి కూడా ఇదేరీతిలో పెట్టుబడి సాయం ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. కేరళ తరహా రైతులకు కౌలు రైతులకు రెండు లక్షల రూపాయల వరకు అన్ని పంటల రుణాలను రద్దు చేయాలని, అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసు మేరకు బోనసు ప్రకటించాలని, గ్రామీణ ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అనేక డిమాండ్లతో తీర్మానాల్ని చర్చించి, రైతు గెలవాలి అనే వినాదంతో రైతుల వద్దకు వెళ్లి పై అంశాలన్నీ రైతులతో చర్చించి కార్యరూపం దాల్చాలని, ఈ రైతు సమ్మేళనంలో నిర్ణయించామని రాము వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, రైతు నాయకులు యోహాను పాల్గొన్నారు.

శాశ్వత తాగునీటి పథకం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నీరు తగ్గుముఖం పట్టిన సింగర చెరువును వారు సందర్శించారు. ఈ సంద్భంగా జి.వి మాట్లాడుతూ దొండపాడు చేపల చెరువు నుండి సింగర్ చెరువుకి కలుషితమైన తాగునీరు నింపి పట్టణానికి సరఫరా చేయటం దుర్మార్గమన్నారు. టిడిపి హయాంలో వినుకొండ పట్టణ శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి 159 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, ఆ నిధులను పక్కనపెట్టి కేవలం 20 లక్షలతో చెరువు కట్టలు వెడల్పు చేసి మునిసిపల్ సాధారణ, ఆర్థిక సంఘం నిధుల ద్వారా 65 లక్షలు దోచుకున్నారని విమర్శించారు. తాము వినుకొండ పుర ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాడు మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్య నాయుడుకి విన్నవించి, కేంద్రం నుంచి తీసుకొచ్చిన మంచినీటి పథకం నిధులను పక్కన పెట్టి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 159 కోట్ల నిధులతో శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేయాలని, నిలిచిపోయిన పైప్లైన్ నిర్మాణాన్ని మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కలుషిత తాగునీరు నిలిపివేసి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని జివి డిమాండ్ చేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-వినుకొండ: బాపట్ల జిల్లా చెరుకుపల్లి ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగమల్లేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మృతుడు అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని నిరసన ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కంచర్ల రామాంజనేయులు, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గుంజి కాళింగరాజు మీడియా కోర్దినేటర్ కంచర్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి వెంకటా చారి, లంకోజి ఏడుకొండలు,కంచర్ల నాగరాజు, కంచర్ల లాలయ్య దోసపాటి వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకటేశ్వర్లు, మల్లాల సాంబశివరావు, గుంటకల నాగేశ్వరరావు, గుంటకల శ్రీను, పొట్లూరి ఏడుకొండలు, నండూరి శ్రీరామ్ మూర్తి, రామస్వామి, తదితర బీసీ నాయకులు పాలుగోని నిరసన ప్రదర్శన చేశారు.

పల్లెలకు ఆరోగ్యవరం 'ఫ్యామిలీ డాక్టర్'



విశాలాంధ్ర-రెంటచింతల : రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం పల్లెలకు ఆరోగ్యవరం లాంటిదని పల్నాడు జిల్లా డీఎంహెచ్ఓ శోభారాణి తెలిపారు. శనివారం స్థానిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్యశాల పరిసరాలను, పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం పాలువాయిలో కొనసాగుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఆరా తీశారు. వీరి వెంట ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పీహెచ్‌సీ వైద్యులు నర్రా కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి ఉన్నారు.

కార్డుదారులకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఫోర్టీఫైడ్ బియ్యం గురించి కార్డు దారులందరికీ అవగాహన కల్పించాలని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి కోటేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్డుదారులకి అవగాహన కల్పించేందుకు మొబైల్ డిస్ట్రిబ్యూటింగ్ వాహనాలపై అతికించేందుకు స్టిక్కర్లను శనివారం ఆవిష్కరించారు. గుంటూరు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-గురజాల : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చైర్మన్ జి.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి అధ్యక్షతన జూలై 22న జరిగే లోక్ అదాలత్‌పై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో మోటార్ వెహికల్ యాక్సిడెంట్స్ కేసులు, భూమికి సంబంధించిన కేసులు పరిష్కరించడం జరుగుతుందని కక్షిదార్లు ఈ సదవకాశన్ని వినియోగించుకుని తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి తెలిపారు. మరింత సమాచారం కోసం స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థని సంప్రదించగలరని కోరారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షర్మిల, గురజాల బార్ ప్రెసిడెంట్ జాని భాష, వైస్ ప్రెసిడెంట్ సుందర జ్ఞానమ్మ, కోట శ్రీనివాసరావు, చీతిరాల కోటేశ్వర రావు, జూనియర్ లాయర్లు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు సత్తెనపల్లి పట్టణ సీఐ యు.శోభన బాబు దిశ యాప్‌పై మహిళలకు వివిధ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించి స్మార్ట్ ఫోన్‌లో 1000 మందికి పైగా మహిళలతో దిశా యాప్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా సీఐ శోభన్ బాబు మాట్లాడుతూ మహిళల భద్రతకు రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలోని పలు ప్రాంతాలలో, కళాశాలలో మహిళలకు దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మహిళా పోలీసులు కలిసి మహిళలు, యువతకు దిశ యాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. స్మార్ట్ ఫోన్స్‌లో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి ఆపద సమయంలో దిశాకు ఎస్ఓఎస్ బటన్ ఉపయోగించి తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలో మహిళల రక్షణ కోసం దిశా యాప్ విశిష్టతపై అవగాహన కల్పించారు. ఒంటరిగా ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు ట్రాక్ మై ట్రావెల్ అను ఆప్షన్ వినియోగించుకుంటే వారు వెళ్లే రూట్‌ను ట్రాక్ చేస్తామన్నారు. ఈ వాహనం సరైన మార్గంలో వెళ్లని పక్షంలో వెంటనే సంబంధిత ప్రాంత పోలీసులను అప్రమత్తం చేస్తుందని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతిఒక్కరితో ఈ దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకునేలా మహిళలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్, సచివాలయ మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో బలహీన వర్గాలకు రక్షణ కరువు

విశాలాంధ్ర-పెదకూరపాడు : బాపట్ల జిల్లా రాజోలులో బలహీన బీసీ వర్గానికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్‌ను వైసీపీ రౌడీ పెట్రోల్ పోసి కాల్చడం దుర్మార్గ చర్య అని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ ఒక ప్రకటనలో అన్నారు. జగన్ రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాలకు చెందిన సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రంలో వైసీపీ గుండాలు విచ్చలవిడిగా అరాచకం చేస్తున్నారని, తన సోదరిని వేధించవద్దని అమర్నాథ్ చెప్పడంతో హంతకులు వైసీపీ గుండాల సహాయంతో అమర్నాథ్‌పై పట్టపగలే పెట్రోల్ పోసి నిప్పంటించారని మద్దిరాల గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వం అమర్నాథ్‌పై జరిగిన దాడిని వక్రీకరిస్తూ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అరాచకాలు జరుగుతున్నాయని జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బలహీన వర్గాలపై దాడులు కూడా పెరిగాయని మద్దిరాల గంగాధర్ దుయ్యబట్టారు. జగన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ వైసీపీ రౌడీస్వామ్యాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏదో ఒక మూల అనునిత్యం బలహీన వర్గాల వారిపై దాడులు జరుగుతున్నా రాష్ట్రంలో క్రైమ్ రేటు తగ్గిందని డీజీపీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసుల వ్యవహార శైలి మార్చుకొని దోషులను పట్టుకుని శిక్షించాలని లేదంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని మద్దిరాల గంగాధర్ డిమాండ్ చేశారు.

సేవా సంస్థల సహకారం

విశాలాంధ్ర-నాదెండ్ల : నాదెండ్ల మండలం మల్లయ్యపాలెం, మైనంపాడు గ్రామలలోని పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు ఎం.శాంతమ్మ, షేక్ మీరాబిలు ఇటీవల మరణించడం జరిగింది. 'ప్రత్తిపాటి ఫౌండేషన్' ద్వారా ఎం.శాంతమ్మ కుటుంబ సభ్యులకు రూ.20 వేలు, షేక్ మీరాబి కుటుంబ సభ్యులకు మరో రూ.20 వేలు, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, 1వ క్లస్టర్ ఇంచార్జి మల్లవరపు జయ ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు అంతయ్య, పార్టీ సీనియర్ నాయకులు రాఘవయ్య, సింగయ్య, మరియదాసు, ఖాజా షేక్, అజితలు అందించారు.

నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట నాదెండ్ల మండలంలోని గొరిజవోలు గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆర్థికంగా వెనుకబడిన టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించారు. వారి కుటుంబాలకు విద్య, వైద్య ఖర్చులు నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం 42 మందికి రూ.4,20 లక్షల ఆర్థిక సహాయం నారా ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంటా సదాశివరావు, విడుపులపాటి వాసు, యన్నం వెంకటరామిరెడ్డి, కాటా శ్రీధర్, నాదెండ్ల మండల మాజీ ఎంపీపీ దగ్గుమల్లి కోటేశ్వరరావు, కనపర్తి బుజ్జి, దివ్య రాఘవయ్య, ముత్యాల అచ్చేశ్వరరావు, పొన్నం పోతురాజు, దివ్య భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పేద వితంతువులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు మిర్చి యార్డు ఎదురు చైతన్య నగర్ నందు వినుకొండ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శనివారం పేద వితంతువులకు నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని సొసైటీ సీఈవో ఎండి. రాజు చేతుల మీదగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం లోని పలు గ్రామాల నందు పేదలకు, వితంతువులకు నిత్యం సరుకులు పంపిణీ చేస్తున్నామని అలానే త్వరలో హాస్పిటల్స్ నందు మెడికల్ కిట్స్ మరియు ప్రసవ మహిళలకు మెడికల్ కిట్స్ అలానే పేద విద్యార్థులకు నోటు బుక్స్ మెటీరియల్స్ అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వినుకొండ చర్చి ఆఫ్ క్రైస్ట్ సభ్యులు ట్రెజరర్ ఎం. రమేష్ బాబు, సెక్రటరీ ఎం. ప్రవళిక, సభ్యులు ఎన్. బ్రహ్మయ్య ,టి. వెంకట కృష్ణ, సిహెచ్ .సమర్పణ రావు, జంగా. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : వైసీపీ ప్రభుత్వంలో అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా అరాచక పాలన సాగుతోందని.. ప్రజాస్వామ్యం బదులు అరాచక స్వామ్యం నడుస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయికి అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. పొద్దున్నే కత్తిపోట్లు, మధ్యాహ్నం మర్డర్లు, సాయంత్రం సజీవదహనాలతో రాష్ట్రం పరిఢవిల్లుతోందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారి పాలెంలో పదో తరగతి బాలుడి హత్య అత్యంత బాధాకరమని ప్రత్తిపాటి అన్నారు. సోదరిని వేధిస్తున్నారని ప్రశ్నించిన బాలుడిని పెట్రోల్ పోసి తగులబెట్టడం అత్యంత దారుణమని.. ప్రశ్నిస్తే హత్య చేస్తారా? అని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అసమర్థతను కప్పిపుచ్చేందుకే పోలీసులు రకరకాల మాటలు చెబుతున్నారని.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన స్క్రిప్టునే పోలీసులు చదువుతున్నారని.. హత్య కేసును అత్యంత పారదర్శకంగా విచారించాలని కోరుతున్నామని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో ఇన్ని ఘటనలు జరుగుతుంటే.. క్రైమ్ తగ్గిందని డీజీపీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నా సీఎం జగన్ చోద్యం చూస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. పోలీస్ వ్యవస్థను వైసీపీ వ్యవస్థగా వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. పోలీసులు ప్రజా భద్రతను వదిలేసి ప్రతిపక్ష పార్టీలను వేధించడంపైనే దృష్టి కేంద్రీకరించాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో రోజురోజుకు అవినీతి, రౌడీయిజం, ఇసుక మాఫియా, మద్యం, గంజాయి తదితర అనధికార కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అడుగడుగునా అరాచకస్వామ్యం వర్ధిల్లుతోందని... అక్రమాల్ని ప్రశ్నిస్తే దౌర్జన్యాలు, తప్పుల్ని నిలదీస్తే హత్యాయత్నాలు, ప్రతిపక్ష పార్టీలకు మద్దతుగా నిలిస్తే అక్రమ కేసులు, ఆర్థికమూలాలను దెబ్బతీయడం, ఆస్తులను ధ్వంసం చేయడాలు నిత్యకృత్యంగా మారాయని ప్రత్తిపాటి ఆరోపించారు.

వసతి గృహం సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని రైల్వే స్టేషన్ మొదటి గేట్ వద్ద వున్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహములను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్‌తో కలిసి సందర్శించారు. అనంతరం విద్యార్థుల వసతి గదులను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. వార్డెన్ల విజ్ఞప్తి మేరకు విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యే, కలెక్టర్‌లను కోరగా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా లింగంగుంట్ల, రెడ్డి నగర్ హాస్టల్ ను మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సంబంధిత వార్డెన్లు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యుఓ సంతోష్ కుమార్, హాస్టల్ వార్డెన్లు నబి హవాబి, రామాంజనేయులు, శ్యామల, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

విశాలాంధ్ర-మాచర్ల : అధిక ఉష్ణోగ్రతల నమోదు దృష్ట్యా పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని సీపీఐ మాచర్ల ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాస రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా జూన్ నెలలో కూడా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయన్నారు. ఇలాంటి సమయాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కష్టతరంగా ఉంటుందన్నారు. ప్రతి యేటా జూన్ 12 నాటికి ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి చేరుతాయని, కానీ ఈ ఏడు మే నెలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు మించి నమోదవుతున్నాయన్నారు. సాయంత్రం ఏడు గంటలు దాటినా వడగాలులు తగ్గటం లేదన్నారు. ప్రభుత్వం విషయాన్ని గ్రహించి ఇప్పటికైనా పాఠశాలలకు సెలవులు ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రతిభావంతులను ప్రోత్సహించడమే లక్ష్యం

విశాలాంధ్ర-బెల్లంకొండ : ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని బెల్లంకొండ మండల జడ్పీటీసి సభ్యులు గాదె వెంకట రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల హెచ్‌ఎం ఎన్.శాంతి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్లంకొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2022-23గాను పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు. మొదటి స్థానంలో విశాలాంధ్ర విలేకరి వెంకటేశ్వర రెడ్డి కుమారుడు వజ్రాల కళ్యాణ్ రెడ్డి 600/568, రెండవ స్థానంలో సమీరా 600/548, మూడవ స్థానంలో పురోహిత్ నరేష్ కుమార్, 600/545లు ఉన్నారు. వారికి మొదటి స్థానంలో ఉన్నవారికి రూ.3వేలు, ద్వితీయ స్థానంలో ఉన్నవారికి రూ.2వేలు, తృతీయ స్థానంలో ఉన్నవారికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు, బహుమతితో పాటు సర్టిఫికెట్, మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా గడ్డి పర్తి చిన్నబాబు మాట్లాడుతూ జగన్ సీఎం అయినప్పటి నుండి అమ్మఒడి, విద్య దీవెన, విద్యా కానుక వంటి పథకాలు అమలు చేస్తూ పేద విద్యార్థులను చదివించే బాధ్యత తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-దుర్గి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. 2022-23లో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, ఎంపీటీసీ కటకం గోపాల్‌లు అందజేశారు. సీఎం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆణిముత్యాల్లో భాగంగా బ్రిలియట్స్ అవార్డ్స్-2023 క్రింద ఫస్ట్ ప్రైజ్ రూ.3000, సెకండ్ ప్రైజ్ రూ.2వేలు, మూడో ప్రైజ్ రూ.వెయ్యి ప్రశంసాపత్రం ప్రకటించటం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు పోలా మల్లికార్జునరావు, పూర్వ విద్యార్థి అనంతరామయ్య, గ్రామ పెద్దలు రాయపాటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష కార్యక్రమం'పై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి, ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ సమతా వాణి మాట్లాడుతూ వాలంటీర్ల సహకారంతో ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు అవసరమైన ప్రతి సర్టిఫికెట్‌ను అప్లై చేయడానికి కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీపీ ఏచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలను అర్హులైన పేదలకు అందేలా చూడాలని సూచించారు. వైఎస్సార్ భీమా విషయంలో అశ్రద్ధ వహించ వద్దని, ఆపదలో ఈ వైయస్సార్ భీమా బాధితుల కుటుంబ సభ్యులకు ఎంతో భరోసా కలిపిస్తుందన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పని తీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏట శివ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు యువత అధ్యక్షుడిగా శంకర్

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షునిగా శావల్యాపురం మండలం కనుమర్లపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ యువ నాయకులు బోడేపూడి శంకర్‌ను నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు వీరికి అభినందనలు తెలియజేశారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన **చాగంటి నందారెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి** ఆర్/ఓ. పాత అంబాపురం గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా, వారి వలన సమాచారం పొంది ఇచ్చు ప్రకటన **ది.03-07-2017వ** తేదీన **వజ్రాల వెంకటరెడ్డి** గారు గురజాల ఎస్.ఆర్.ఓ నందు రిజిష్టరు వీలునామా **B.K.III 44/2017** ను నా క్లయింటు పేరు మీద రిజిష్టరు చేసియున్నారు. **ది.15-05-2023వ** తేదీన బ్యాంకు లోను తీసుకొనుటకు జంగమహేశ్వరపురం గ్రామంలో గల చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వద్దకు వెళ్ళు మార్గమధ్యంలో ఒరిజినల్ వీలునామా పోగొట్టుకున్నాను. నా క్లయింటు ఆ రోజు నుండి ఎంత మందిని విచారించినను దొరకలేదు. కావున ఒరిజినల్ వీలునామా ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

(సంప్రదించవలసిన చిరునామా)

కోట శ్రీనివాసరావు, న్యాయవాది
గురజాల : 9866469668

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 164/2014

బిట్వీన్:
కటికం కోటేశ్వరరావు మరియు ఇతరులు
- Petitioner/Plaintiff

మరియు

D8: కటికం వర్ధనమ్మ భర్త చిన్నభిక్షం, గృహిణి, హిందు వయసు 50 సం//లు, పెదగార్లపాడు గ్రామము, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
- Respondent / Proposed 8th defendant

పై నెంబరు గల **O.S. No. 164/2014** లో పిటిషనర్ /వాది మీపై దాఖలు చేయగా శ్రీకోర్టు వారు **O.S. No. 164/2014** లో నోటీ సులు నిమిత్తం ది.19.06.2023వ తేదీన వాయిదా వేసియున్నారు. ఆరోజున **ఉదయం 10.30 నిమిషలకు** హాజరు అవగలరు. లేని యెడల ప్రత్యేక్షముగా తీర్మానించబడును.
వాయిదా: 19-6-2023

భువనగిరి హనుమంతరావు,
చాగంటి సురేష్
పిటిషనర్ తరపున,
న్యాయవాదులు, గురజాల,
సెల్ : 9491660688.

బాపట్ల జిల్లా

జిల్లా స్థాయిలో మెరిసిన విద్యార్థులు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జగనన్న అణిముత్యాలు, స్టేట్ బ్రిలియన్స్ అవార్డులకు చీరాల ఏపీ మోడల్ స్కూల్ నుండి 6గురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జె.సరళ అన్నారు. ఇంటర్మీడియట్ నుండి డి.దేవసాగర్ (ఎం.పీ.సీ),ఎస్. పూర్ణిమహిమవర్షిణి (సిఇసి), టి. జాహ్నవి (బైపిసి) ఎంపికయ్యారు. వీరు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం అందజేశారు. 10వ తరగతి నుండి జి.నోమశ్రీకి రూ.50 వేలు, ఎస్ కె సాహిల్‌కు రూ.30 వేలు, బి.వెన్నెల రూ. 15 వేలు చొప్పున ప్రైజ్ సర్టిఫికెట్ షీల్డ్ మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే చెంచు గరటయ్య, ఆర్‌జెడి సుబ్బారావు, డివిఈఓ అంజనేయులు, డిఈఓ రామారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీకి మూడు బహుమతులు

విశాలాంధ్ర - బల్లికురవ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా ర్థులకు ప్రకటించిన జగనన్న ఆణి ముత్యాలలో గుంటుపల్లి కేజీబీవీ కాలేజీ, పాఠశాలకు చెందిన విద్యార్థినులు కేజీబీవీ విభాగంలో జిల్లా స్థాయిలో మూడు బహుమతులు సాధించారు. ఇంటర్మీడియట్ ఎంఇసి గ్రూపు రెండో సంవత్సరానికి చెందిన కె శ్రీవల్లికి రూ. 50వేలు జిల్లా స్థాయిలో బహుమతి సాధించింది. పదో తరగతిలో ఎస్ సింధు భాయ్ జిల్లాలో ద్వితీయ స్థానం సాధించి రూ. 30 వేలు బహుమతిని అందుకుంది. పావని పద్మ జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించి రూ. 15 వేలు బహుమతి సాధించింది. వీరికి శనివారం బాపట్ల జిల్లా కేంద్రంలో మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ రంజిత్ భాష, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బాచిన చెంచు గరటయ్య చేతుల మీదగా బహుమతులతో పాటు,ప్రశంసా పత్రం, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ సరళ కుమారిని సత్కరించి విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

చిన్నప్పటి నుంచే చదువుపై శ్రద్ధ పెట్టండి

విశాలాంధ్ర - చీరాల : చిన్న నాటి నుంచి విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలని, వాకి ప్రతిభ ఆధారంగా పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి కీర్తిని తెచ్చి పెడుతుందని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. పాఠశాల స్థాయిలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం పేరాల మునిసిపల్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన చిన్నారులైన దామర్ల సుకన్య, కొమ్ముల కీర్తన,భువనగిరి యామినిలకి ప్రభుత్వ బహుమానం పాఠశాల స్థాయిలో ఒక్కొక్కరికి రూ.3 వేలు, 2 వేలు, వెయ్యి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిసాల్మన్ రాజు, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు డి యదాలమ్మ, మునీరుల్లా ఖాన్, జిల్లా సైన్సు కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, రాజేంద్రప్రసాద్, వై.గాంధీ, చంద్రశేఖర్, సుందర రామిరెడ్డి, రమణారావు, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్లలో భూ రీసర్వే

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం కింద భూరీసర్వే చేపడుతున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం జరిగిన సర్వే రికార్డులతో నేటికి సమస్యలను ఎదుర్కొంటున్నామని బాపట్ల మునిసిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించే దిశలో గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో మళ్ళీ రీ సర్వే చేసి డాక్యుమెంట్లను ప్రజలకు ఇవ్వడానికి శనివారం డ్రోన్ ఫ్లైట్స్ ద్వారా స్థలాలన్నీ రీ సర్వే చేయనున్నట్లు తెలిపారు. బాపట్ల డిఎస్పి వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారన్నారు. వైస్సార్సీపీ మండల అధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి, గన్నవరం అనంతరం, తదితర గ్రామాల్లో అంగన్వాడి కేంద్రం నందు 5 సంవత్సరాల నిండిన చిన్నారులకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు అందజేసి పై తరగతులకు పంపించినట్లు సూపర్వైజర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేట్ డే జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు టి రమాదేవి దేవరాణి, హేమలత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

విశాలాంధ్ర-అద్దంకి ; ఉరి వేసుకొని యువకుడు బలన్మరణానికి పాల్పడిన సంఘటన పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో ఉన్న నవ్య అపార్ట్‌మెంట్‌లో శనివారం జరిగింది. పట్టణానికి చెందిన పోచేపల్లి హరీష్ (31) అవివాహితుడు శనివారం స్దానిక నవ్య అపార్ట్‌మెంట్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం అందుకున్న అద్దంకి సీఐ రోశయ్య సంఘటనాస్దలికి చేరుకొని ఆత్మహత్య చేసుకున్న హరీష్ మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మునిగిపోతున్న నలుగురిని కాపాడిన పోలీసులు

- అభినందించిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల మండలం సూర్యలంక సముద్రంలో మునుగుతూ ఒక్కసారిగా వచ్చిన అలల దాటికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న ముగ్గురు మహిళలను, ఒక బాలుడిని పోలీసులు రక్షించిన ఒడ్డుకు చేర్చారు. ఎస్పీ ఆదేశాలతో తీరంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడూ తీరానికి వచ్చే యాత్రికులను పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. శనివారం బాపట్ల పట్టణం వివేకానంద కాలనీకి చెందిన కురగంటి మహేశ్వరి, తలతోటి లక్ష్మి, కట్టా. రమణమ్మ, తాళ్లతోటి బ్రహ్మయ్య సముద్రంలో మునిగి పోతూ కేకలు వేశారు. దీంతో సూర్యలంక అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం.పోతురాజు గమనించి గజ ఈతగాళ్లను సహచర పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసి సముద్రంలో కొట్టుకు పోతున్న ముగ్గురు మహిళలు, ఒక బాలుడిని రక్షించారు. పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తంచేశారు. ప్రమత్తతతో మునిగిపోతున్న వారిని రక్షించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు: మంత్రి

విశాలాంధ్ర - బాపట్ల : దేశ చరిత్రలో ఎవ్వరూ చేయ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో శని వారం జిల్లా స్థాయి జగనన్న ఆణి ముత్యాలు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రాధాన్యత గుర్తించి పేదరికంవల్ల పిల్లల చదువులు ఆగిపోకూడదని విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో పాఠశాలలను మూడు దశల్లో నాడు నేడు కార్యక్రమం క్రింద వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నారన్నారు. పేద పిల్లల చదువుకోసం అమ్మ వడి,వసతి దీవెన, విదేశీ విద్యా కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు,అవార్డులు, నగదు పురస్కారాన్ని ఇచ్చి ప్రోత్సాహించడానికి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థులు విద్యమీద దృష్టి పెట్టి చదవాలన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉంటుందని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 24 మందికి,ఇంటర్ మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 14 మందికి రూ. 14.55 లక్షల చెక్కులను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణ మూర్తి, రాష్ట్ర మార్కెటింగ్, సహకార ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, జాయింట్ కలెక్టర్ సి. హెచ్.శ్రీధర్, విద్యాశాఖ ఆర్ .జె.డి సుబ్బారావు,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

చెరకుపల్లి ఘటనలో ముద్దాయిల అరెస్ట్

పగతోనే హత్య.. రాజకీయ కోణం లేదు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : చెరుకుపల్లి మండలం రాజవోలుకు చెందిన ఉపాల అమర్‌నాథ్‌ను (14)ను శుక్రవారం పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటనలో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. చెరుకుపల్లిలో మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అమర్‌నాథ్ అక్కను వెంకటేశ్వరెడ్డి వేధిస్తుండటంతో ఈ విషయాన్ని అతని తల్లిదండ్రులకు చెప్పటంతో వారు వెంకటేశ్వరరెడ్డిని మందలించారన్నారు. దీంతో అమర్‌నాథ్‌పై పగ పెంచుకున్న వెంకటేశ్వరరెడ్డి చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం అతని స్నేహితుల సహాయంతో ట్యూషన్‌కు వెళుతున్న అమర్‌నాథ్‌ను అడ్డుకుని, కొట్టి, మొక్కజొన్న బస్తాల వెనుకకు తీసుకువెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడ నుండి పారిపోయారన్నారు. అమరనాథ్ కాలినగాయలతో అరుస్తుండగా చుట్టుపక్కల వారు వచ్చి ఆసుపత్రికి తరలించారన్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి చేర్పించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ఈ ఘటనపై అమర్‌నాథ్ తల్లి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు 24 గంటల్లోపే ఘటనకు పాల్పడిన ముద్దాయిలను అరెస్టు చేశామన్నారు. వీరిలో ప్రధాన ముద్దాయిగా పాము వెంకటేశ్వరరెడ్డి ఉన్నారన్నారు. వేమూరు సీఐ వెంకటేశ్వరావును ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించగా, ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన సీఐ వెంకటేశ్వరరావు ఉదయం 9 గంటలకు ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశామని మరొక ముద్దాయిని అరెస్టు చేయవలసి వున్న దని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తులో పోలీస్ అధికారులు ఎంతో కృషి చేశారని తెలిపారు. మృతుని కుటుంబానికి ముద్దాయి కుటుంబానికి గతంలో ఎటువంటి రాజకీయ తగాదాలుగాని, రాజకీయ నేపథ్యం గాని లేదని, ఇరు కుటుంబాలు కూలి పనులు చేసుకొని జీవిస్తారని కేవలం ముద్దాయికి మృతుని మీద ఉన్న ద్వేషంతోనే నేరానికి పాల్పడ్డాదని తెలిపారు. ఈ కేసుకు రాజకీయ రంగు పూయవద్దని దర్యాప్తుని పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాస్త్రీయంగా చేస్తున్నా మని ఏ ఒక్క ఆధారాన్ని కూడా వదలకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, మృతుని యొక్క మరణ వాంగ్మూలాన్ని కూడా జోడించి సరైన సాక్షాలను న్యాయస్థానం ముందు ఉంచి దోషులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు.

పురస్కారాలు బాధ్యతలు పెంచుతాయి

ఐసీడీఎస్ పీడీ ఉమా

విశాలాంధ్ర - బాపట్ల : పురస్కారాలు బాధ్యతలు పెంచుతాయని ఐసీడీఎస్ పీడీ కె.ఉమా తెలిపారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఏపూరి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన పురస్కారం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవ చేసే వ్యక్తులను గుర్తించి వారికి పురస్కారాలు ఇవ్వటం చాలా గొప్ప విషయమని అన్నారు. బాధ్యతగా పనిచేసే వ్యక్తులు ఎందరో ఉంటారని అటువంటి వారిని సేవా భావంతో గుర్తించి వారికి పురస్కారాలు ఇవ్వటం ద్వారా సమాజానికి ఒక గొప్ప సందేశం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా భావంతో వెళ్ళినప్పుడే మంచి విలువలు పెరుగుతాయని అన్నారు. సిడిపిఓ శైలజ మాట్లాడుతూ సమాజ సేవ అనేది ఒక బాధ్యతతో కూడుకున్న విషయమని అన్నారు. ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి పురస్కారాలు ఇవ్వడం ద్వారా వారిలో చైతన్య నింపవచ్చని అన్నారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేస్వర రావ్ను అభినందించారు. బాలల సంక్షేమ అధికారి వేమ రామాంజనేయులు మాట్లాడుతూ బాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు బాలలను ప్రోత్సహించడం ద్వారా వారి కభవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని అన్నారు .ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఎదిగితే మంచి విజయాలు సాధ్యమవుతాయని అన్నారు.ఈ సందర్భంగా సన్వి దేవలకు బాలజాతీయ ప్రతిభా రత్నా పురస్కారం అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న శనివారం 30 మందికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బుచ్చేస్వర రావు,శాంతి రూరల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు కనపర్తి రాజారావు, గ్రేస్ ఫౌండేషన్ డైరెక్టర్ శాలెం రాజు ఏపూరి బ్రదర్ ఫుడ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

హరగోపాల్‌పై రాజద్రోహం కేసు ఎత్తివేయండి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం ఎంతో కృషి చేసిన హరగోపాల్‌పై ఉపా చట్టం కేసు నమోదు చేయడం దుర్మార్గపు చర్యని,దేశంలో రాజద్రోహం కేసు తీసివేయలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.శనివారం ప్రొఫెసర్ హర గోపాల్ పై ఉపా చట్టం నమోదు చేయడాన్ని నిరసిస్తూ చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం నుంచి గడియార స్తంభం సెంటర్ వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం కోసం ఎంతో కృషి చేసిన ప్రొఫెసర్ హరగోపాల్ పై ఉద్దేశ్య పూర్వకంగా రాజ ద్రోహం కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్యని,ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కులను కాలరాస్తున్నారని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాచరికపు పాలన కొనసాగిస్తున్నారని, గొంతెత్తి న వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి కుట్ర పూరిత రాజకీయాలు మానుకోవాలని లేదంటే దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.తక్షణమే ప్రొఫెసర్ హర గోపాల్ పై పెట్టిన ఉపా చట్టం కేసును తొలగించాలని అన్నారు. దేశంలో రాజ ద్రోహం కేసును ఎత్తివేయాలని,పాలకులు ఈ కేసును రాజకీయ శత్రువులపై ప్రయోగించి ప్రజా స్వామ్య హక్కులను కాలరాస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత జన సమైఖ్య నాయకులు మాచర్ల మోహనరావు,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మణిబాబు,జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్, పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టిస్ నాయకులు దుడ్డు విజయ సుందర్,ఒరుగంటి రెడ్డి సంఘం నాయకులు బక్క జయరామిరెడ్డి, సీనియర్ సిటీజన్స్ నాయకులు యలమందరెడ్డి,దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ జిలాని, ఉట్ల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ రామకృష్ణ చెరుకుపల్లి రాక

విశాలాంధ్ర - బాపట్ల : తన అక్కను వేదించవద్దు అన్నందుకే అత్యంత పాశవికంగా దారిలో అడ్డగించి పెట్రోల్ పోసి రౌడీ మూకల చేతిలో హత్య గావించబడిన ఉప్పాల అమర్‌నాథ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ఆదివారం మధ్యాహ్నం చెరుకుపల్లి రానున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. శనివారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని రోజురోజుకు దాడులు హత్యలు పెరుగుతున్నాయన్నారు. అమర్‌నాథ్‌ను హత్య చేయబడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సింగరకొండ డిమాండ్ చేశారు.

అమర్‌నాథ్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - మార్టూరు : బీసీ విద్యార్థి అమర్ నాథ్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాలుడి కుటుంబానికి తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. పదో తరగతి విద్యార్థి అమర్నాథ్‌పై పెట్రోల్ పోసి నిప్పుపెట్టి దారుణంగా చంపారని రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. వైసీపీ కార్యకర్త వెంకటేశ్వర్ రెడ్డిని నిలదీయడమేనా బాలుడు చేసిన పాపమా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో ఏపీ క్రైమ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిపోయిం దన్నారు. వైసీపీ గూండాలు బీసీ విద్యార్థిని కాల్చిచంపినా సీఎం జగన్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు.

వెంకటేశ్వరరెడ్డిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - బాపట్ల : చెరుకుపల్లి రాజవోలు గ్రామంలో 10వ తరగతి చదువుతున్న అమర్నాథ్ అనే బాలుని అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి హత్య చేసి వైసీపీ కార్యకర్త పాము వెంకటేశ్వరెడ్డిని కఠినంగా శిక్షించాలని పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ధైర్యాన్ని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

జిల్లాలో ముగ్గురు ఎస్సైల బదిలీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ఉత్వర్వులు జారీ చేశారు. జె.నాగరాజును వేమూరుకు, పి.సురేష్‌ను అమర్తలూరుకు, టి.అనీల్‌కుమార్‌ను అమర్తలూరు నుంచి వీఆర్‌కు అటాచ్ చేశారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని కావూరివారి పాలెం పంచాయితీ పరిధిలో ఉన్న పొలాల నుండి మట్టి నమూనాలను భూసార పరీక్షల కోసం సేకరించారు. వాటిని నేరుగా పరిక్షా కేంద్రాలకు తరలించి ఫలితాలు తెలుపనున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్షల వలన నేలలో తగ్గిన పోషకాలను గుర్తించి దానికి సరి అయిన ఎరువులు వేయడానికి వీలు అవుతుంది అని అన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రంలలో సమాచారం ఇస్తే అధికారులు స్వయంగా వచ్చి మట్టి నమూనాలను సేకరించి పరీక్షా కేంద్రాలకు పంపి ఫలితాలు తెలుపుతారు అని అన్నారు.

సరైన మందులు తీసుకుంటే టీబీ పూర్తిగా నయం

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆరు నెలల పాటు టీబీ మందులు వాడినట్లయితే పూర్తిగా వ్యాధి నుంచి విముక్తి చెందుతారని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టీబిపై అవగాహన కల్పించారు.

రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యంతోనే హత్యలు : ఎమ్మెల్యే అనగాని

విశాలాంధ్ర - రేపల్లె / చెరుకుపల్లి : రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యం తోనే హత్యలు హత్యాచారాలు, మహిళలపై దాడులు పెరిగాయని టిడిపి శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాల వారి పాలెంలో హత్యకు గురైన బాలుడు అమర్నాథ్ కుటుంభ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన తొడబుట్టిన అక్కను ఎందుకు ఏడి పిస్తున్నావంటూ ప్రశ్నించిన అమర్నాథ్ పై వైసీపీ రౌడీ మూకలు దాడి చేసి అత్యంత పాశవికంగా హతమార్చటం దారుణం అన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున బాలుడి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహకారంతో పాటు, ఎన్టీఆర్ ట్రస్ట్ తరుపున ఇంటర్ చదువుతున్న అమర్నాథ్ అక్కను ఉచితంగా ఉన్నత చదువులు చదివిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం అమర్నాథ్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అమర్నాథ్ భౌతికకాయాన్ని చెరుకుపల్లి సెంటర్లో రోడ్డు పై ఉంచి ఆందోళన చేపట్టారు. వైసీపీ రౌడీ మూకలు ప్రభుత్వం, పోలీసులు కొమ్ముకాస్తూ న్నారని అన్నారు. రేపల్లె రూరల్ సీఐ శివ శంకర బాలుడి హత్యను, ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నం చేశారని ఆరోపించారు. తొలుత హత్య కేసు నమోదు చెయ్యకుండా, కుటుంభ కలహాల నేపథ్యంలో బాలుడే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడని నమ్మించే ప్రయత్నం చేశాడని ఆరోపించారు. తెలుగుదేశం, ఇతర ప్రజా సంఘాల హెచ్చరికలతో చేసేది లేక కేసు నమోదు చేశాడని చెప్పారు. సభ్య సమాజం తలదించుకునే అత్యంత దారుణమైన ఘటన జరిగితే బాధిత కుటుంబానికి అండగా ఉండాలసిన సీఐ ఇలా వైసీపీ కార్యకర్తలా వ్యవహరించటం సిగ్గు చేటన్నారు. సీఐ ని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. డౌన్ డౌన్ వైసిపి, డౌన్ డౌన్, సీఐ అంటూ పెద్ద ఎత్తున తరలి వచ్చిన జనంతో నినాదాలు చేశారు. చెరుకుపల్లి లో దాదాపు రెండు గంటల పాటు చేసిన ఆందోళల క్రమంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పోలీసులకు స్వల్ప ఉద్రిక్తత, తోపులాటలు జరిగాయి. రేపల్లె డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్ డి ఓ జగన్నాథం పార్థ సారధి, రేపల్లె పట్టణ, రూరల్ సీఐ లు, నజీర్ బేగ్, శివశంకర్, ఇతర పోలీస్ సిబ్బంది పరిస్థితిని సమీక్షించారు. తెలుగుదేశం ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదని చెప్పారు. ఆర్‌డిఓ, డిఎస్పీలు ఉన్నతాధికారులతో మాట్లాడి అమర్నాథ్ కుటుంభ సభ్యులకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం, నివేసనా స్థలం, ఇల్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం

విశాలాంధ్ర - చీరాల : తాను జన్మించిన గ్రామంలో సాహితీవేత్త బట్ట మోహన్ రావు ప్రతి మంగళ, శనివారాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేదలను ఆదుకోవడానికి తాను ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డీజీపీగా పనిచేసిన మహాసముద్రం భాస్కర్ సతీమణి కట్ట నాగేశ్వరి అన్నారు. దేవాంగపురి గ్రామంలోని గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం బట్ట మోహన్రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు మాట్లాడుతూ కట్టా నాగేశ్వరి మా గ్రామస్తుల అవటం మా అదృష్టమని, దానగుణానికి ఆమె ప్రతికని 70 మందికి అన్నదానం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుత్తి పరంజ్యోతి, పద్మాకర్ రావు వృద్ధులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీరాల : సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలలో ఉచితంగా నిపుణులైన వైద్యులతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 1200కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి అన్నారు. రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం చీరాలలో ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మమత రాయపాటి మాట్లాడుతూ సమాజంలోని అందరికి నాణ్యమైన వైద్యం అందాలనే దృక్పథంతో చీరాల కామధేను కాంప్లెక్స్ దగ్గర ఉన్న రమేష్ స్పెషాలిటీ క్లినిక్‌లో ఆదివారం ఉదయం 7నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, వారి పాత రిపోర్ట్‌లతో రావాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-అద్దంకి ; రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. మండ లంలోని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం కామేపల్లి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా నేతల ఇసుక దోపిడీ కారణంగా నేటికీ గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మరమ్మ తులు నోచుకోలేదన్నారు. దశాబ్ద కాలం గడవకముందే ప్రాజెక్టులోని గేట్లు తుప్పు పట్టిపోవడం చూస్తుంటే నేటి ప్రభుత్వ పనితీరుకు నిలువుదట్టంగా కనిపిస్తోందన్నారు. గుండ్లకమ్మ జలాశయ పరిధిలో చేపలవేటపై జీవనం కొనసాగిస్తున్న జాలర్ల కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటే ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గుండ్లకమ్మ నదిలో ఎలాంటి అనుమతులు లేకుండా డ్రెజ్జర్ల ద్వారా నదీ గర్భంలో టన్నుల కొద్దీ ఇసుకను అక్రమంగా వైకాపా నేతలు తరలిస్తున్నారని, అధికారులకు చెప్పినా చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందారన్నారు. పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైకాపాను గద్దెదించి తెదేపాను అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు.

టీపీఓగా లక్ష్మి బాధ్యతలు

విశాలాంధ్ర - చీరాల : చీరాల పురపాలక సంఘం పట్టణ ప్రణాళిక అధికారిగా లక్ష్మి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రణాళిక సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు చీరాలలో పనిచేసిన రామకృష్ణ విజయవాడ సీఆర్‌డీఏ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా టీపీఓ లక్ష్మి మాట్లాడుతూ పట్టణంలో అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిషనర్ ఆదేశాలతో పట్టణ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని వినకొండ మున్సిపల్ కార్యాలయం నుంచి బదిలీపై చీరాల వచ్చినట్లు తెలిపారు.

పద్మశాలి సాధికార సమితి కన్వీనర్‌గా సాంబయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ విభాగం పద్మశాలి సాధికార సమితి కన్వీనర్‌గా మండలంలోని ఈపురుపాలెం మాజీ ఎంపీటీసీ సభ్యుడు అవ్వారు సాంబయ్యను తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు నియ మించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి పదవిలో నియమించినందుకు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, బీసీ సెల్ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్రకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, మళ్లీ అధికారంలోకి రావడానికి తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

జగనన్న సురక్షపై అవగాహన

విశాలాంధ్ర - బల్లికురవ : సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికారులు కృషి చేయాలని సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు చింతల పేరయ్య అన్నారు.శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 23వ తేదీన ప్రారంభించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు,సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టంగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.అధికారులు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోని వారి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని వాలంటీర్లకు జగనన్న సురక్ష పై అవగాహన కల్పించలనారు.ఈ సమావేశంలో ఎంపీడీవో కృష్ణ, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - మార్టూరు : గరుడ ఏరోస్పేస్ వారి ఆధ్వర్యంలో శనివారం మార్టూరులో డ్రోన్ వినియోగంపై గ్రామ వ్యవసాయ సిబ్బందికి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గరుడ ఏరోస్పేస్ డీలర్ మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు వ్యవసాయ కూలీలు కొరత ఉండటం కూలి ఖర్చు అధికమవడం వలన సాగు ఖర్చు గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఈ తరుణంలో పురుగుమందుల పిచికారీ కొరకు డ్రోన్ల వినియోగించడం వలన రైతులకు తక్కువ ఖర్చుతో పని జరగటంతోపాటు వినియోగించే ముందు కూడా పూర్తిగా వినియోగం అవటం వలన రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె .వి. శ్రీనివాసరావు మాట్లాడారు.